# పారిపో

'సత్యమూర్తి' నీవు చనిపోవాలి! ఆనందంగా అంతం కావాలి. నీ శరీరం. బ్రతుకగూడదు. ప్రాణం నిలుపుకున్నావో నీ జీవితంతో ముడిపడే నేను మనిచేయక వదలను. నీవు చచ్చినంతలో ఎవరూ ఇంత పలుచని కన్నీళ్ళనయినా కానగానీయరు పాపం! సత్యమూర్తి' అనలేరు. అనరాదు. ఎంత తొందరగా కొరగాని నీ శరీరాన్ని వదిలిస్తే పోలీసు డిపార్టుమెంటు అంత ఋణపడి వుంటుంది. నీ ఊపిరి గాలులు ఈ పవిత్ర దేశాన్ని తాకనీయగూడదు, అందుకే త్వరగా నీ స్థానం వెదికేందుకే పారిపో! పాపం ప్రక్షాళన అక్కడే అని తెలుసుకో. ఏ మాత్రము రెండో వైపు మొగ్గే ప్రమాదం చేయకు. ఎన్నో రకాలుగా, ఇంకెన్నో విధాలుగా, మరెంతో చిన్న చూపుగా. ఇంకెంతో ఈర్ష్యగా, వివిధ కోణాల్లోనుండి పరికించి, వెకిలించి, వికృతంగా, వింతగా చూస్తున్న ఈ ప్రజలనుండి దూరంగా అంటే ఎవరికి అందకుండా, మట్టి నీ పాప భారాన్ని మోయకుండా, తాటిచెట్టులా ఎదిగి ఉన్న నీ పాపాగ్ని నుండి దూరంగా నిన్ను వెంటాడకుండా ఈ లోకంనుండి పారిపో! ఊ...ఒక క్షణం అలస్యంచేయవద్దు. ఈ విధంగా నీకు తోడై, నీడై, ఎల్లప్పుడూ వెన్నంటే నా కన్నా ఈ ప్రపంచములో నున్న శక్తులేగాక, సూర్యచంద్రాదులు, నే చెప్పినట్టు చెప్పరు కదా, కనీసము వాళ్ళకున్న శక్తుల ద్వారానయినా నిన్ను మాడ్చి పిప్పిచేయరు. ఎందుకు చచ్చిపోవాలీ? ఈ నిండు ప్రాణాన్ని ఎందుకు తీసుకోవాలి అని నీ రాక్షసగుణం అనుకుంటున్నది కదూ! నీవు చేసిన పాపాన్ని అపుడే మర్చిపోయేవులా వుంది. కాని నేనున్నానే! నిన్ను వెన్నంటి నీలోనున్న కలుషితాన్ని రేపి క్షణక్షణము నిన్ను మాడ్చి వేస్తుంటాను.

పుట్టుకతోనే మోసపోయిన నీవు, తల్లిగా పెంచిన అమ్మ అనే పదానికి, ఆ శరీరానికి బంధీవైనావు. నీ నీడలోనే తన ఆనందపుటంచుల్ని చూసుకుంటూ పగలనక, రాత్రనక శ్రమించి ముద్దూ, మురిపాలలో ముంచెత్తి నిన్నొక వ్యక్తిగా గుర్తించే టట్టుగా ఈ ప్రపంచానికి తెలియబర్చింది. తన రక్తాన్నే ఆయుధంగాచేసి బి. యె. చదివించగల్గింది. అరిగే కాళ్ళేగాని ఫలించే ఆశలేకపోయింది. నీ కీళ్ళన్నీ నొప్పులు పుట్టాయి. నీ ఆలోచనలన్నీ వేడెక్కాయి. మస్తిష్కంలో ప్రమాన్పడి పోయిన నీ కోరికకు ఏ ఒక్క ఉద్యోగము నిన్ను ఆదరించలేకపోయింది. చదువుకొనటయే సరదగా, అందంగా ఉందనుకున్న నీవు ముందు ముందు అగచాట్లు, అంతిసు దశకు తీసుకొస్తుందనే ఆలోచన రాకపోయింది. కరడుగట్టిన నీ హృదయానికి విరుగుడైనట్టుగా చివరికి ఒక మహానుభావుడి దయవల్ల, జాలివల్ల కాదుకాదు తన స్వార్థానికి నిన్నొక సాధనగా బలిచేసే ఆలోచనతో 'కలాసీ' ఉద్యోగముతో నిన్ను ప్రేమించగలిగాడు. చూశావా! డబ్బున్నవాడినే ఎవరైనా ప్రేమించేది. ఈ నీచ పులీలు వలకు దిగబారి తమ పుణ్య భూమి ఒడిలో కొరిగి దానవత్వముకు బంధీయై కర్కశము నిండి పిశాచాల్లా పీక్కుతినే ఈ మనుషులు, 'తిండికి గుడ్డకు', మొహం వాచినవాడినెలా ప్రేమిస్తుంది! ఏమని ప్రేమిస్తుంది? పైవాడు బెదిరిస్తూ ఉంటుంటే శక్తినంతటినీ కూడదీసుకుని శరవేగంతో సాగుతున్న నీ ఆలోచనల్లకు అలసట కలిగించి, దుమ్ము కొట్టుకున్న బట్టలకు, మసిపూసుకున్న మొహం జతచేసి, ఆ రైళ్ళ ఇంజన్ల క్రింద పనిజేసినపుడు కదిలే రైలుకి చేరబోయే గమ్యస్థానంకు ఉన్నంత దూరంలో, చదువుకు, జీవితానికి తారతమ్యం ఉందని వూహించేవాడవు.

ఆ రోజు అదే జీవితంలో తొలి రోజుగా జీత మందుకున్న రోజు, కదిలే కాలంలో ఎన్నో పూల విచ్చుకునే రోజు. ఆ రోజు ఎన్ని గులాబుల పూవులతోటలో నిన్ను వెన్నంటి విహరించేను. ఉరకలు, పరవళ్ళు తొక్కుతున్న నీవు జీతం కళ్ళచూడగానే వెచ్చటి వేడి బిందువులు నీ చెక్కిళ్ళను తడిపివేశాయి. అమ్మ తన్మయత్వంలో మునిగి తన కష్టం ఫలించందని తనివితీరా ఆనందాశ్రువులతో నీ వొడిలో ఏడ్చేసింది. కర చెప్పులతో కర్రుమన్న శబ్దాన్ని చూసి ఆశ్చర్య పోయావు. శరీరము ఒక్కసారి బిర్రబిగిసుకు పోయింది. నీ సంపాదన చెరిసగాయిచేపి కన్నీళ్ళను నాల్గు కన్నులలో పైకి జారకుండాదా చేసుకున్నారు. గుండె దిటవుజారినా నిలద్రొక్కుకుని అమ్మని ఓదార్చేవు 'ఇంకెంత ఒక్క సంవత్సరము పోతే మన సంపాదన ఇంకెవరూ దోచుకోరని' కాని నీకు తెలియక పోయినా ఒక్క సంవత్సరము నీ సంపాదనపై ఎటువంటి పగపట్టి కాటులేస్తోందని ఆ నిజానికి తెలుసు.

మామయ్య కూతురు నీ దగ్గర కొచ్చినప్పుడు ఎంతో సంతోషించావు కాని దాని వెనుకున్న ఆంతర్యం గ్రహించ గల్గినపుడు నీ గుండె నీ స్థానంలో ఉండలేదని మరోకమారు తెలియబర్చింది. మీనాక్షిని మామయ్య దగ్గరకు తీసుకెళ్ళినపుడు ఎదురుదెబ్బతిన్నావు'. యెదవ నాయుల నాకూతుర్ని లేవదీసుకుపోయింది. కాక దాని అవసరము తీర్చేసుకున్నాక ఇంట ఇడుస్తావా. ఎందుకురా సదువుకున్నావు. నీ సదువుకు నిప్పెట్టించా. ఎందరి ఆడ కూతుర్లని చెరుస్తావురా' మునసబుని ఎదుట

ఉంచి ముక్కచీవాట్లు పెట్టించి ఇట్లాంటి పనులెప్పుడైనా జేస్తే నీ వొళ్లు చీరేస్తానని బెదిరించి కూతురు చెప్పబోయే మాటలకు తాళం బిగించి మీనాక్షిని నీ జీవిత రథముపైకి తోలేడు. గంజినీళ్ళకే చాలని జీతంతో తలకొట్లో నుంచి అప్పుల రోకలితో శరీరాన్ని పిండి చేసుకున్నావు. పట్టణంలో బ్రతకాలంటేనే పీకనులిపినంత పని

‘చంటోడికి జొరం మందు తీసుకురా బావా’ అనినపుడు నిన్ను నువ్వు ఎంత గాయ పర్చుకున్నావు. కాబూలీ వాళ్ళ అప్పులతో చెయ్యిచాపే నీ కింకెవరూ జాలిచూపిస్తారు? గోరుచుట్టుపై రోకలి పోటున్నట్లువాడి అవసరం తీరిపోయిందినగా ఉద్యోగంలోనుండి నిన్ను లాగేసాడు. ఆ రోజే రాజా బాధనంతటిని విస్మరించి ఒక్కసారి దేవుని ఒడిలో వాలి బడలిక తీర్చుకొందుకై వెడలిపోయింది. తల్లి నెత్తిన పిడుగుపడింగి. హృదయం స్తంభించి పోయింది. కూర్చున్నచోటే కర్ర కట్టుకుపోయింది. మీనాక్షి శరీరము కర్కశానికి బంధీ అయింది. ఆ కఠినత్వము నీపై చూపింది. ‘చేతగాని వాడవు. నిన్ను నమ్ముకున్నందువల్ల నాబ్రతుకు సర్వనాశనమైంది. చేతగాని వాడికి పెళ్ళాం, పిల్లల విలువేం తెలుస్తాది’ అన్నది. ఆ మాటకు నీలోని విషపు పడగ తల యెత్తింది. ఆ కాటుకు మీనాక్షి ఆహుతి అయిపోయింది

పోలీసువాళ్ళు వెంట తరుముతున్నారు. ఎన్నాళ్ళని ఈ దొంగ నాటకమాడుతావు? ఎప్పటికైనా దొరికేదాకా విడిచిపెట్టేదే లేదంటూ వెన్నంటుతున్నారు. హుం! ఎక్కడికి పారిపోగలవు? నానుండైనా తప్పించుకో

రచన:
కుమారి మనుకొండ సత్యవతి

గలివా? మనిషిగా బ్రతకాడడానికి కూడా అవకాశమీయని ఈ ప్రపంచములో నీకిక తలదాచుకునే చోటే లేదు. నిన్నంతనా వొత్తిడిచేసి నీలోమార్పును తీసుకవస్తున్న నన్ను మాత్రం దూషించకు. మానవుడుగా నిలువగలిగే హక్కులు పొందలేక పోయావు.

హుం! కానీ, బండినొచ్చే వేళయింది, వచ్చేస్తోంది. నిన్నెవరూ ఆపటంలేదు మీనాక్షి పిలుస్తోంది రాజీ ‘నాన్నా’ అంటోంది. నీ వొడిలో నిద్దురపోయేటందుకు ఆప్యాయతతో అమ్మపిలుస్తోంది. ఒక్కటి మాత్రం నిజం నీవు బ్రతికుంటే ప్రపంచమే బిగ్గిగా తయారై నిన్ను మసిచేయక తప్పదు.

నీవు జీవితంలో నిల్చినపుడు ప్రపంచము ఎన్నోమార్లు ఏడ్చింది. ఇప్పుడు ఏడుస్తూంటే ఆనందంగా నవ్వుతుంటుంది. ‘ఆగు’! ఇంతవరకు చేసిన నీ వాగ్ధాటికి నేను పూర్తిగ లొంగిపోయాను. ఇక నాలోనున్న ఆవేశము తనమార్గాన్ని వెతుకుతుంది. కనుచూపు దగ్గరిలో వస్తున్న మెయిలుకి అంతకన్నా స్పీడులో నాశరీరాన్ని నుంచాను.



రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్‌వారి "మిడిశంభొట్లు"లో ఒక దృశ్యం.